క్లుప్తంగా

ఘనంగా బొడ్రాయి బోనాలు



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో బొడ్రాయి పండుగ సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాజేంద్ర నగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్, అంబేడ్క ర్‌నగర్ కాలనీ, మాణిక్యమ్మ కాలనీ, వేంకటే శ్వర కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను బొడ్రాయి వద్దకు తీసుకొచ్చి నైవేద్యంగా సమర్పించారు. 2010లో నిర్వహించిన ఈ పండుగ అనంతరం ప్రస్తుతం రెండు రోజుల పాటు ఘనంగా బొ డ్రాయి పండుగ నిర్వహించారు. స్థానిక ప్రాం తాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్ తదితరులు

గోల్కొండ: ఉర్సు ఉత్సవాలు ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీక అని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. హకీంపే ట్‌లోని హకీమ్షా బాబా దర్గా 385వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన దర్గాను సందర్శించి దర్గాపై పూల చాదర్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రాచీనమైన ఈ దర్గాకు ఏటేటా వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని, అంతేకాకుండా పెరు గుతున్న భక్తులకు అనుగుణంగా ఇక్కడ సౌకర్యాలు కూడా పెరుగుతున్నాయన్నారు. అన్నదాన కార్యక్రమంతో పాటు దర్గా నిర్వాహ కులు ఉచిత దర్గా తరపున పెళ్లిళ్లు చేయిస్తూ ఒక నూతన ఒరవడిని సృష్టించారని ఆయన అన్నారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకి కార్పొరేటర్ ప్రతినిధి హారూన్ ఫరాన్, గోల్కొండ కార్పొరేటర్ ప్రతినిధి బదర్ ఉద్దీన్, దర్గా ముతవలి, అలీ ముద్దీన్, సయ్యద్ జబ్బార్ తదితరులున్నారు.

రోడ్లపైనే వాహనాలు.. రాకపోకలకు ఇబ్బందులు



పురానాపూల్ ఇక్బాల్‌గంజ్ మద్యం దుకాణాల వద్ద నిలిచిన ద్విచక్ర వాహనాలు

జియాగూడ: పురానాపూల్ నుంచి జియాగూడ రహదారిలో మద్యం దుకాణాలు పుట్టగొడు గులా వెలిశాయి. దీంతో ప్రయాణికులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలకు సైతం బార్‌లు, వైన్స్‌ల కారణంగా నానా ఇబ్బందులు కలుగుతున్నాయి. రహదారి మధ్య వరకు ద్విచక్ర వాహనాలు నిలిపి వేసి మద్యం దుకాణాలకు వెళ్తుండడంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. పురానాపూల్ చౌరస్తాలోనే మద్యం దుకాణాలు విపరీతంగా వెలిశాయి. తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తడం తో పాటు ప్రమాదాలు కూడా జరుగు తున్నాయి. అలాగే జాతీయ రహదారి, మేకల మండి, నవోదయ గంగానగర్, కమేళా గేటు పక్కన వెలిసిన బార్‌ల కారణంగా కూడా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తలెత్తుతుంది. ఇక్కడి నుంచే ఆర్టీసీ బస్సులు, భారీ వాహ నాలు రాకపోకలు కొనసాగుతుండగా ప్రమా దాలు కూడా జరుగుతున్నాయి. గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే మద్యం దుకాణాల ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

యువకుడి అదృశ్యం



నర్సింహాచారి (ఫైల్)

శంషాబాద్: తండ్రితో గొడవపడి ఇంటి నుం చి బయటికి వెళ్లిన యువకుడు అదృశ్య మైన సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుం ది. వివరాలు ఇలా ఉన్నాయి.. రాజేంద్ర నగర్ సర్కిల్ గగన్‌పహాడ్‌కు చెందిన వేణు గోపాల్ చారికి అతని పెద్ద కొడుకు నర్సింహా చారితో ఈ నెల 16న గొడవ జరిగింది. ఆ తర్వాత ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన నర్సింహాచారి తిరిగి రాలేదు. అతడి కోసం గాలించినా వెతికినా ఆచూకీ లభించకపోవడం తో ఆదివారం ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సుల్తాన్‌పల్లి-కేబీ.దొడ్డి మార్గంలో ఎంటేరువాగు వద్ద దెబ్బతిన్న సీసీ రోడ్డు



రోడ్డు పక్కకు దిగిన వాహనం

వంతెన నిర్మాణం ఎప్పుడో.?

- వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజల ఆందోళన
- రాకపోకలకు తప్పని ఇబ్బందులు
- అధ్వానంగా మారిన సుల్తాన్‌పల్లి-కే జీ.దొడ్డి దహదారి

శంషాబాద్ రూరల్: వరద దాటికి బీటలు వారిన సీసీ రోడ్డు.. కుంగిపోయిన కల్వర్టుతో ఈ మార్గం ప్రమాదకరంగా మారింది. మండలంలోని సుల్తా న్‌పల్లి-కేబీ.దొడ్డి గ్రామాల మధ్యలోని దరహదారి అధ్వానంగా మారింది. సుల్తాన్‌పల్లి శివారులోని ఎంటేరు వాగుపై ఈ మార్గంలో నిర్మించిన కల్వర్టు పూర్తిగా దెబ్బతింతి. ఓ వైపు కుంగిపో వడంతో వాహనాలు అటువైపు వెళ్లకుండా తాత్కాలికంగా కట్టెలు ఏర్పాటు చేశారు. అర కిలోమీటరు మేర సీసీరోడ్డు బీటలు వారింది. ఇరుగ్గా ఉన్న ఈ రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోవడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందులు తప్పడం లేదు.

ఏటా వరద తాకిడి

ఎంటేరు వాగుపై కల్వర్టుతో పాటు కిలోమీటరు దూరం వరకు సీసీ రోడ్డు వేశారు. అయితే వానా కాలంలో భారీ వర్షాలకు ఎంటేరువాగు పొంగిపొ ర్లుతుండటంతో కల్వర్టు, సీసీ రోడ్డు ముంపునకు గురవుతున్నాయి. వరద తాకిడికి కల్వర్టు, రోడ్డు కింద భాగంలో మట్టి కుంగిపోవడంతో కల్వర్టుతో పాటు రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారింది.

మూణాళ్ల ముచ్చట.

రెండు గ్రామాల మధ్యలో గతంలో మట్టి రోడ్డు ఉం డగా.. ఏడేళ్ల క్రితం రూ.88లక్షల సీఆర్‌ఆర్ నిధు లతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఏడాదికే సీసీ రోడ్డు కాస్తా బీటలు పారడం మొద లైంది. ఇక గత రెండేళ్లుగా భారీ వర్షాల కారణంగా వరదదాటికి కల్వర్టు పూర్తిగా దెబ్బతింది.

వంతెన నిర్మిస్తేనే..

ఎంటేరువాగుపై కల్వర్టు ప్రాంతంలో భారీ వం తెన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది. వరద రోడ్డుపై నుంచి పారకుండా వంతెనతో పాటు రోడ్డు ఎత్తు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. వంతెన, రోడ్డు నిర్మాణం కోసం అధికారులు పలుమార్లు ప్రతిపాదనలు పంపినా ఆచరణకు నోచుకోలేదు. మరో నెల రోజుల్లో వర్షాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనులు చేయడానికి అడ్డంకులు ఏర్పడుతాయని గ్రామ స్తులు పేర్కొంటున్నారు. పనుల్లో జాప్యం చేస్తే ఎప్పటిలాగే ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపో తాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

శంషాబాద్: పట్టణంలోని గొల్లపల్లి హనుమాన్ సమేత ఇష్టకామేశ్వరీ, కాశీవిశ్వేశ్వర స్వామి దేవా లయ అష్టమ వార్షికోత్సవ పూజలు వైభవంగా కొన సాగుతున్నాయి. ఆదివారం ఆలయంలో రుద్రహో మం, గోపూజ, మహామంగళహారతి, అవాహిత దేవ తార్చనలు, వేదపారాయణం, కుంకుమార్చన, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కె. చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జిట్ట సిద్దులు దంప తులు, నర్సింహారెడ్డి, చంద్రాచారి, యాదయ్య, వెంక టేష్‌గౌడ్, పాండు, బాబు, బిక్షపతి, బాలయ్య, రాము చారి, నరేందర్, భాస్కర్, బాల్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, నవీన్, నర్సింహ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



బలిహరణ పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



ధ్వజారోహణ చేస్తున్న దృశ్యం

ఘనంగా ధ్వజారోహణం

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, మంచిరేవుల గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం 9గం టలకు హవనము, బలిహరణ పీఠ ప్రతిష్ట పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు వేదమం త్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణం, హారతి, ప్రసాద గోష్టి పూజలు చేశారు. సాయంత్రం 6గం టలకు భేరి పూజ, దేవతాహ్వానము, హనుమంత సేవ, హారతి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తాం



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర వంశీ తదితరులు

గోల్కొండ: బోజగుట్టలో అర్హులైన వారికే డబుల్ బెడ్‌రూంలు కేటాయించేలా చర్యలు తీసుకుం టానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బోజగుట్ట డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి న్యాయపరమైన చిక్కుల విషయంపై గుడిమల్కాపూర్ బీజేపీ నాయకులు ఆదివారం కేంద్రమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సుమారు 300 మంది లబ్ధిదా రుల కోసం న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు కాపీలను కేంద్రమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా కేం ద్రమంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయి స్తుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ నిధులను పక్కదారి పట్టించడం, రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటుందన్నారు. కాగా అర్హు లైన వారికి అండగా నిలుస్తానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన లబ్ధిదారుల న్యాయవాదులతో ఫోన్‌లో మాట్లాడి అర్హులైన వారికి న్యాయం జరిగేంత వరకు న్యాయం పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర వంశీ తదితరులున్నారు.

పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యం

బండ్లగూడ: మన ఇంటితో పాటు చుట్టు పక్కల పారి శుద్ధ్యం ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉం టామని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవ సరం ఉందని 3, 4వ డివిజన్‌ల కార్పొరేటర్లు సంతో షరాజిరెడ్డి, రవీందర్‌రెడ్డిలు అన్నారు. కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్‌ను వారి వార్డులలో నిర్వహించారు. తమ ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచిం చారు. రోడ్లపై ఇష్టానుసారంగా వ్యర్థాలను వేయ వద్దని రిక్షా వాళ్లకు మాత్రమే రోజూవారి చెత్తను అం దించాలన్నారు. ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేసి ఇస్తేనే వారు తీసుకుంటారన్నారు. తమ వార్డుల పరిధిలో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించటంతో పాటు గడ్డిని తొలగించాలని శానిటై జేషన్ సూపర్‌వైజర్లకు సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



హైదర్షాకోట్‌లో పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్లు

వృద్ధుల కోసం ప్రత్యేక ఆస్పత్రి

గోల్కొండ: సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు ప్రీమియర్ ఆస్పత్రి ముందుకు రావడం అభినందనీ యమని పద్మభూషణ్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెహిదీపట్నం పిల్లర్ నెం. 78 వద్ద కొత్తగా నిర్మించిన ప్రీమియర్ సీనియర్ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన వైద్య సర్వీసులో సీనియర్ సిటిజన్ల కోసం ఇటువం టి ఆస్పత్రి చూడలేదన్నారు. ప్రీమియర్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ మహేష్ మర్దా మాట్లా డుతూ.. 65 ఏళ్లు పైబడ్డ వారికి అన్నిరకాల వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఒకే భవనంలో ఆస్పత్రిని ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్ప త్రుల్లో ఎక్కువ శాతం ఆక్యుపెన్సీ సీనియర్ సిటిజన్లదే ఉంటుందని ఆయన అన్నారు. దీనిని తాను గుర్తించి వీరి కోసం ప్రత్యేక ఆస్పత్రిని నిర్మించాలని ఆలోచన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల వైద్య అవసరాలను తీర్చడంలో పూర్తి సమర్థ విధానాన్ని అనుసరించి ప్రీమియర్ సీనియ ర్‌ను ప్రారంభిస్తున్నామన్నారు.

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం



హాఫీజ్‌పేట్ నేతలను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న రవి కుమార్ యాదవ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎం.రవికుమార్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం హాఫీజ్‌పేట్ డివిజన్‌కు చెం దిన మన్యం, శ్రీను ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీకి అత్యధిక ఆదాయం శేరిలింగంప ల్లి నుంచే వస్తుందన్నారు. అయితే బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతుల కల్ప నకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆదిత్య, శ్రీకాంత్, జగ దీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నానల్‌నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి

గోల్కొండ: నానల్‌నగర్ డివిజన్‌లో అన్ని ప్రాం తాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ అన్నారు. ఆది వారం ఆయన డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహి యుద్దీన్ నానల్‌నగర్ డివిజన్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ నిధులు కేటాయిస్తున్నారన్నారు. వరద ముంపు నివారణకు బాక్స్ టైప్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, నిజాం కాలనీ, అల్ హస్నాత్ కాలనీలలో బాక్స్ టైప్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, దీంతో ఈ రెండు కాలనీలకు వరద ముంపు ప్రమాదం తప్పిందన్నారు.

అవతార్ మెహర్ బాబా పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: యావత్ మానవాళికి ప్రేమ విలువ లను పంచిన మహనీయుడు అవతార్ మెహర బాబా అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సుబ్రమ ణ్యం అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో అవతార్ మెహర్ బాబా హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో మెహర్‌బాబా పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. సాంస్కృ తిక సాహిత్య సమ్మేళనాలతో కూడిన ప్రవచనా లను తెలుగులోకి అనువాదించి పుస్తకరూపం లో తీసుకురావడం ఎంతో అభినందనీయమ న్నారు. అనంతరం మెహర్ భక్తులతో రవీ ద్రభారతి ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్య క్షుడు రామకృష్ణయ్య, హైదరాబాద్ కేంద్రం కార్యదర్శి రాజేందర్ మెహర్‌లతో పాటు జం టనగరాలకు మెహర్ భక్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ: సేవా సంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం కిస్మత్‌పూర్‌లోని రాక్‌చర్చిలో మార్క్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి వైద్య శిబిరాలతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గోకరి సురేష్‌గౌడ్, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఎస్‌టీ, బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి మందులను పంపిణీ చేసి ఆరోగ్య సలహాలు ఇచ్చారు.



రాక్ చర్చిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ మహేందర్‌గౌడ్

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్: రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగలను పర్మనెంట్ చేయాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర ఆహ్వాన సంఘం కోశాధికారి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర మున్సిపల్ మూడో మహాసభ వాల్ పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ...ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండదని.. అందరినీ పర్మ నెంట్ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ అమలుకు నోచలేదన్నారు. మున్సిపల్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఉద్యోగ, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు కావాలన్నారు. పర్మనెంట్ చేసే వరకు కార్మికులకు కనీస వేతనం రూ.26,000లకు పెంచాలని డిమాం డ్ చేశారు. ముఖ్యమంత్రి మే డే సందర్భంగా రూ. వెయ్యి పెంచడం దారుణమన్నారు. పారిశుద్ధ్య కారి ్మకులకు పర్మినెంట్ చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇంటి జాగా ఉన్న వారికి రూ.10 లక్షల రుణ సదుపాయం కల్పించాలన్నారు. మర ణించిన కార్మికులకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలన్నారు. ఒడిశా తరహాలో తెలం గాణలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బందిని పర్మనెంట్ చేయాలని తదితర డిమాం డ్లను సాధించుకోవడం కోసం జూన్ 6న మేడ్చల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవి ష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సభలను మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, శ్రీను, శ్యామలమ్మ, సరస్వతీ, పెం టమ్మ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



గోల్కొండ: ఐకమత్యంగా ఉంటేనే అన్ని రకాలైన హక్కులను సాధించగలుగుతామని అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా అంబటి శ్రీనివాస్ నియమితు లైన సందర్భంగా ఆయనను ఆదివారం పద్మశాలి సేవా సంఘం భవనంలో గజమాలతో సన్మానించి శివాజీ మహరాజ్ జ్ఞాపికను అందజేశారు. ఈ సంద ర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పద్మశాలి యువకులు సమాజ సేవలో ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల దేవేం దర్, బాలేష్ కుమార్ తదితరులున్నారు.

దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం సమర్పిస్తున్న దివ్యాంగుల పట్టణ సమాఖ్య ప్రతినిధులు

రాయదుర్గం: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీకి ఆదివారం దివ్యాంగులు వినతిపత్రం సమర్పించారు. ఈ సం దర్భంగా శేరిలింగంపల్లి దివ్యాంగుల పట్టణ సమాఖ్య అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతినెల దివ్యాంగుల ప్రతినిధుల సమావేశం నిర్వహించేం దుకు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. ప్రత్యేకంగా దివ్యాంగుల భవనం ఏర్పా టుకు చర్యలు తీసుకుంటే తమకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. దివ్యాంగుల కోసం స్థలం కేటాయించి భవనం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లల కోసం సమ్మర్ క్యాంపులు అభినందనీయం



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆలే భాస్కర్‌రావు, కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

గోల్కొండ: జనహిత్ చారిటబుల్ ట్రస్ట్ వారు రెం డు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుం డటం గొప్ప విషయమని బీజేపీ ఓబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్‌రాజ్ అన్నారు. జనహిత్ ట్రస్ట్, ఈఎల్‌ఎం ఫౌండేషన్ వారు పిల్లల కోసం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొన్న చిన్నారులకు ఆదివారం ఆయన గౌలిగూడ కార్పొ రేటర్ ఆలే భాగ్యలక్ష్మితో కలిసి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల కోసం సమ్మర్ క్యాం పుల్లో పిల్లల శారీరక, మానసిక ఉల్లాసం కోసమే కాకుండా వారికి చదువు పట్ల కూడా అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఇటువంటి వేసవి శిబిరాల్లో పాల్గొన్న చిన్నారులు చిన్ననాటి నుంచే తమ భావి లక్ష్యాలను నిర్ణయించుకునే అవకాశం ఉంటుంద ని, తాము ఇష్టపడే క్రీడను సైతం వారు బాగా నేర్చుకుంటారని ఆయన అన్నారు. అనంతరం ఆయన జనహిత్ ట్రస్ట్‌ను ప్రారంభించిన దివంగత గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవ లను కొనియాడారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో పాల్గొన్న చిన్నారులతో కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి ముచ్చటించి సమ్మర్ క్యాంపులో వారు నేర్చుకున్న విషయాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్యదర్శి కట్టా నర్సింగరావు, బీజేపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీని వాస్, దేవర వంశీ, ముల్లె రాకేష్, దేవర శివకుమార్, ప్రభు పూజారి తదితరులున్నారు.